రాగం : తాళం : గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు సంగీతం : కె. రామాచారి

# 17. నీ ఇంట

ప॥ నీ ఇంట పారాడు పసిపాపలం

నీ పాటలే పాడు చిన్నారులం

పలుకు తేనెల గూర్చి నీకీర్తినే ఇలా

పాడేము వినవమ్మ భరతావనీ ॥నీ ఇంట॥

చ॥1 మంచుకొండలు సిగలో మల్లె దండలు కాగా

పచ్చపచ్చని చేలు పట్టు చీరై విరియ

మున్నీటి కెరటాలు మూడు రేకులు విరియ

అందాలు చిందు మా అమ్మా నీవేనని ॥నీ ఇంట॥

చ॥2 వేద గానము మాకు వినిపించినావని

ఆది కవికే పలుకులందించినావని

సిద్ధార్థునికి జ్ఞానసిద్ధినిచ్చావని.. బుద్ధం శరణం గచ్ఛామి,

సంఘం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి

వీరులకు త్యాగులకు వెన్ను తట్టావనీ ॥నీ ఇంట॥

చ॥3 శాంతి సమరము సల్పి స్వారాజ్యమును గెల్చి

పాలనములో ప్రజాస్వామ్యమే నడిపించి

మువ్వన్నె జెండాను ముచ్చటగ ఎగిరించి

మురిసి పడు మా కల్పతరువు నీవేనని ॥నీ ఇంట॥

LITTLE MUSICIANS ACADEMY LMA INDIA Since 1999